ఘనంగా శివాజీ జయంతి

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా శివాజీ జయంతి వేడుకలు
- పలు చోట్ల విగ్రహావిష్కరణ
- యువకుల బైక్ ర్యాలీ

జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. యువకులు, బీజేపీ అభిమానులు బైక్‌లపై ర్యాలీ నిర్వహించి జై భవానీ.. జై శివాజీ అంటూ నినాదాలు చేశారు. పలు చోట్ల ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు శివాజీ విగ్రహాలను ఆవిష్కరించారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. – సాక్షి, నెట్‌వర్క్


అడవి మామిడిపల్లిలో బీజేపీ నాయకులు


బోధన్‌లో నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్


గోవూరులో..


డొంకేశ్వర్ మండలం అన్నారంలో విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎస్సై రాహుల్


వేల్పూర్‌లో విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి


కల్దుర్కిలో నివాళులు అర్పిస్తున్న జనని యూత్ సభ్యులు, గ్రామస్తులు


ఏఆర్పీ క్యాంప్‌లో విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మేడపాటి ప్రకాశ్‌రెడ్డి


బాల్కొండలో..


రుద్రూర్‌లో నివాళులు అర్పిస్తున్న నాయకులు


సులేమాన్‌నగర్‌లో ...


కోటగిరిలో విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న యువసేన సభ్యులు


రెంజల్‌లో నివాళులు అర్పిస్తున్న గ్రామస్తులు


రుద్రూర్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు


సాలూర మండలం ఖాజాపూర్‌లో..


బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌లో..


నందిపేటలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో..


కుద్వాన్‌పూర్‌లో..


బషీరాబాద్‌లో నివాళులు అర్పిస్తున్న యూత్ సభ్యులు


ఆర్మూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు


బోధన్‌లో నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు


సాలూర మండల కేంద్రంలో..

క్లుప్తంగా

మాజీ ప్రజాప్రతినిధులను పరామర్శించిన ఎమ్మెల్యే

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాలవత్ ప్రకాశ్‌నాయక్ మాతృమూర్తి ఇటీవల మృతిచెందడంతో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. అలాగే కమ్మర్‌పల్లి మాజీ ఎంపీపీ అంజమ్మ తండ్రి ఇటీవల మృతిచెందగా కోనాసముందర్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, నీరడి భాగ్య, నాయకులు ఉన్నారు.

కబడ్డీ టోర్నీ విజేత పడగల్



వేల్పూర్: మండలం పడగల్‌లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్స్ ఇన్విటేషన్ కబడ్డీ టోర్నమెంట్‌లో పడగల్ జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం రాత్రి నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో పడగల్ జట్టు విన్నర్‌గా, కొత్తపల్లి జట్టు రన్నర్‌గా నిలిచాయి. అనంతరం విజేత జట్లకు నగదు బహుమతి అందజేశారు. మోహన్, పుణ్యరాజ్, శాంతయ్య, పులి రాజన్న, వినోద్, టోర్నీ నిర్వాహకులు సందీప్, శంకర్, దాస్, శివరాజ్, విజయ్‌కుమార్, సుమన్, శేఖర్, లాజర్ పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన

రెంజల్: మండలంలోని బాగేపల్లిలో శ్రీ లక్ష్మణ హనుమాన్ సమేత సీతారామచంద్రస్వామి ఆలయంలో హనుమాన్, శివ పంచాయతన, నవగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను మంగళవారం నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు సాయాగౌడ్, పాములు సాయులు, సాయిబాబగౌడ్ సోమవారం తెలిపారు. మూడు రోజుల పాటు ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నవీపేటలో..

నవీపేట: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయంలో మంగళవారం నుంచి దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించనున్నట్లుముదిరాజ్ సంఘ ప్రతినిధులు సోమవారం తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి, పీఠాధిపతులు మంగిరాములు మహరాజ్, పిట్లకృష్ణ మహరాజ్, సిద్దేశ్వర మహరాజ్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

ఎంవీఐగా బాధ్యతలు స్వీకరించిన వివేకానంద్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని ఎంవీఐ కార్యాలయంలో మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌గా వివేకానంద్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనర్లు వాహనాలు నడపవద్దని, వాహనదారులు ధ్రువీకరణ పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



బోధన్: కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కోటగిరి మండల కేంద్రంలో బాధిత కుటుంబ సభ్యులు సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట దీక్ష చేపట్టారు. ఇటీవల కుటుంబ పెద్ద మరణిస్తే అంత్యక్రియలు చేయడానికి ఎవరూ రాలేదని దీంతో మనోవేదనకు గురయ్యామని వాపోయారు. న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు స్వాతి, సాయవ్వ పేర్కొన్నారు.

శివాలయంలో పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి ఆలయంలోని శివలింగానికి అభిషేకం చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

సిద్దులగుట్టపై ఉన్న రామాలయం నుంచి కొనేరు వరకు సీసీ రోడ్డు, భక్తుల కోసం షెడ్డు నిర్మాణానికి సిద్దులగుట్ట ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎస్‌హెచ్‌వో రవి కుమార్, బి.సుమన్, గంగారెడ్డి, మల్లయ్య, హజారి సతీశ్, ప్రశాంత్‌గౌడ్, జిమ్మిరవి, సంధ్య, కౌన్సిలర్ కొంతం మంజుల పాల్గొన్నారు.

దేశంలో సీఏఏ, ఎన్‌ఆర్సీ అమలు చేస్తాం

- ఎంపీ ధర్మపురి అర్వింద్
- ఎడపల్లిలో ఘనంగా శివాజీ విగ్రహావిష్కరణ


మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

ఎడపల్లి: దేశంలో సీఏఏ, ఎన్‌ఆర్సీ అమలు చేస్తామని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఎంపీ సోమవారం రాత్రి ఆవిష్కరించారు. హిందూ ధర్మం కోసం పోరాటం చేసిన గొప్ప వీరు శివాజీ అని అన్నారు. దేశంలోకి ఇతర దేశాలకు చెందిన వారు చొరబడుతున్నారని దీని కోసమే ఎన్‌ఆర్సీ అమలు చేస్తున్నామని అన్నా రు. ప్రస్తుతం దేశంలో ముగ్గురు ఛత్రపతి శివాజీలు ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం యోగి, హోంశాఖ మంత్రి అమిత్‌షాలు ఉన్నారని అన్నారు. ఎంపీ ఎన్నికలు ఔరంగజేబుకు ఛత్రపతి శివాజీకి మధ్య జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఎన్నికలలో ఎవరి వైపు నిలబడలో ప్రజలు నిర్ణ యించుకోవాలని చెప్పారు. రాహుల్ గాంధీ జోడో యాత్రకు స్పందనలేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి, శివాజీ వ్యవస్థాపక కమిటీ అధ్యక్షుడు రామచందర్, విగ్రహ దాత సాంబశివరావు, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజిత యాదవ్, ఎంపీటీసీలు మనీషా, నాయుడి స్రవంతి, తాజా మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ ఆకుల మాధవి, శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఎడపల్లిలో ప్రతిష్ఠించిన శివాజీ విగ్రహం, పాల్గొన్న ప్రజలు

వాగులకు నీటిని వదలాలి

బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

భీమ్‌గల్/ వేల్పూర్: నియోజకవర్గంలోని కప్పల వాగు, పెద్ద వాగులను నీటితో నింపితే రైతులకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే భీంగల్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడుతూ.. పెద్ద వాగు, కప్పల వాగు పరివాహక ప్రాంత రైతుల కోరిక మేరకు ప్యాకేజీ 21 ద్వారా మెంట్రాజ్‌పల్లి పంపు హౌస్ నుంచి పెద్ద వాగులోని చింతలూర్ అవుట్ లెట్, కప్పలవాగులోని బడా భీంగల్ అవుట్ లెట్ పాయింట్ల నుంచి పెద్ద వాగు, కప్పల వాల్లోకి నీటిని వదలాలని సీఈ మధుసూదన్, ఈఈ భాను ప్రకాశ్‌లకు పలు సూచనలు చేశారు. కప్పల వాగు, పెద్ద వాగులలో 300 క్యూసెక్కుల చొప్పున నీటి ని నింపితే వాగులకు ఇరువైపులా ఉన్న బోర్లలో నీటి మట్టం పెరిగి రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. అనంతరం అధికారులకు లేఖ రాశారు.


ఇరిగేషన్ సీఈతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఈ-పాస్‌తోనే ఎరువులు విక్రయించాలి

డొంకేశ్వర్: ప్రతీ డీలరు ఈ-పాస్ మిషన్ ద్వారానే ఎరువులను రైతులకు విక్రయించాలని మండల వ్యవసాయాధికారిణి జోత్స్నభవానీ అన్నారు. సోమవారం డొంకేశ్వర్ మండల కేంద్రంతో పాటు మారంపల్లి, నికాల్‌పూర్ గ్రామాల్లోని మందులు, ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఎరువుల నిల్వలు, రికార్డులను పరిశీలించి యాప్‌లో వివరాలను నమోదు చేశారు. దుకాణాల్లో లైసెన్సు, స్టాకు బోర్డు, ధరల పట్టికను కొనుగోలుదారులకు కనిపించేవిధంగా ఉంచాలన్నారు. అలాగే డొంకేశ్వర్ సొసైటీని సందర్శించారు. ఏఈవో నరేశ్‌తో కలిసి పీఎం కిసాన్‌కు కేవైసీ పూర్తి చేసుకోని రైతులకు కేవైసీని పూర్తి చేయించారు. కేంద్ర ప్రభుత్వం అందజేసే పంట పెట్టుబడి సాయా న్ని పొందాలంటే రైతులు తప్పనిసరిగా కేవైసీ చేసుకోవాలని సూచించారు.


ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న జోత్స్నభవానీ

సంక్షిప్తం

నవీపేట తహసీల్దార్‌గా నారాయణ

నవీపేట: తహసీల్దార్‌గా నారాయణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు విధులు నిర్వర్తించిన ధన్వాల్ ఎడపల్లికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో వర్ని నుంచి బదిలీపై వచ్చిన నారాయణ బాధ్యతలు చేపట్టారు.

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ప్రారంభం

బోధన్‌రూరల్: మండలంలోని మావందికుర్దు గ్రామంలో పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్, జీపీ కార్యదర్శి సుధాకర్, ప్రోగ్రాం కో–ఆర్డినేటర్లు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడిని కలిసిన నాయకులు

ఆర్మూర్‌టౌన్: నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేశ్‌ను ఆర్మూర్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్, ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి పులి యుగందర్, పల్లె శ్రీనివాస్, ఖాందేశ్ ప్రశాంత్, మిర్యాల్‌కర్ కిరణ్, బొకెట్టి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

ఆర్మూర్‌టౌన్: తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన గజానన్‌ను బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. నాయకులు పోలసుధాకర్, పూజనరేందర్, అగ్గు క్రాంతి, పృథ్వీ పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రమశిక్షణ తప్పనిసరి

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ఎంతో అవసరమని రోటరీ క్లబ్ ఆఫ్ఆర్మూర్ అధ్యక్షుడు గోపికృష్ణ అన్నారు. పట్టణంలోని జిరాయత్‌నగర్‌లోని విద్య హైస్కూల్‌లో సోమవారం రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు సబ్జెక్ట్ నాలెడ్జ్ టెస్ట్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు పుష్పకరావు, పట్వారీ తులసి, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు లావణ్య, ఇమ్రాన్, వాసు, రాజేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెరిగిన కరువు భత్యం అమలు చేయాలి

బోధన్: పెరిగిన కరువు భత్యాన్ని బీడీ కార్మికులకు అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశ్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని తట్టికోట కాలనీలోని బీడీ కార్ఖానాలో సోమవారం నిర్వహించిన కార్మికుల సమావేశంలో మాట్లాడారు. పెరిగిన కరువు భత్యం అమలు కోసం సంఘటితంగా పోరాడాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. యూనియన్ ఏరియా కమిటీ ప్రతినిధులు, కార్మికులు గంగామణి, లక్ష్మి, సుజాత, జ్యోతి, సునంద, అరుణ, రాజమణి, సువర్ణ పాల్గొన్నారు.

మాజీ డీసీవోపై చర్యలు తీసుకోవాలని తీర్మానం

సుభాష్‌నగర్: జిల్లా సహకార అధికారిగా విధు లు నిర్వహించి బదిలీపై వెళ్లిన సింహాచలంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డీసీసీ బీ తీర్మానం చేసింది. ఈ మేరకు సోమవారం డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన మహాజనసభ నిర్వహించారు. మూడు, నాలుగు సీజన్లుగా ధాన్యం కొనుగోలు విషయంలో సొసైటీలకు రావల్సిన కమీషన్ రాకపోవడంపై చర్చించారు. ధాన్యం కమీషన్ రాక చా లా సొసైటీలు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యా యని చైర్మన్లు వాపోయారు. గతంలో ఈ విషయమై ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఇందుకు బాధ్యుడైన డీసీవోపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

బాల్కొండ: మండలంలోని జలాల్‌పూర్ శివారులో ఉన్న రంగనాథుని ఆలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఏకశిల ధ్వజ స్తంభం, ఆలయ గోపుర శిఖరాన్ని, గరుత్మంతుడు విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నవీపేట: మండలంలోని నాళేశ్వర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఓఎన్‌జీసీ పథకం ద్వారా 284 మంది విద్యార్థులకు బ్యాగులను సోమవారం అందజేశారు. నిరుపేద విద్యార్థులకు బ్యాగులను అందించేందుకు ఎంపీ అర్వింద్ అరవింద్ పీఎం నరేంద్రమోడీతో ఫోన్‌లో మాట్లాడారని బీజేపీ మండల అధ్యక్షుడు, తాజామాజీ సర్పంచ్ ద్యాగ సరిన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు భూషణ్, దశరథ్, గణేశ్, సాయిరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన నాయకులు

బోధన్‌టౌన్: మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణను కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కమిషనర్‌ను కలిసిన వారిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా మొయినొద్దీన్, కౌన్సిలర్లు శరత్‌రెడ్డి, పిట్లసత్యం, ఇమ్రాన్, శ్రీకాంత్, అబ్దుల్లా, తలారి నవీన్, నాయకులు దా ము, చిరంజీవి, విష్ణువర్ధన్‌రెడ్డి, అర్షద్ పాషా ఉన్నారు.

అల్పాహారం అందజేత

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఆలూర్ గంగారెడ్డి ఫౌండేషన్ నిర్వాహకురాలు, బీజేపీ రాష్ట్ర నాయకురాలు విజయభారతి అల్పాహారాన్ని సోమవారం అందజేశారు. హెచ్‌ఎం నరేందర్, ఉపాధ్యాయులు అశ్ఫక్ అహ్మద్, మహేశ్, సుభాష్, విజయ్, రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు



బోధన్‌టౌన్: చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని విజేత, సాయి విజేత జూనియర్ కళాశాలలో ఆదివారం రాత్రి వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాటాడారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా విద్యను అభ్యసించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు రమణారెడ్డి, అంజనా దేవి, ప్రిన్సిపాల్ భూలక్ష్మిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

రుద్రూర్: పోతంగల్ మండలం కొడిచర్లకు చెందిన ఉపాధ్యాయుడు నాగయ్యకు డాక్టరేట్ రావడంపై మాలమహానాడు మండల అధ్యక్షుడు మిర్జాపూర్ సాయన్న హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోతంగల్ చెక్‌పోస్ట్ వద్ద నాగయ్యను సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	రాజధాని ఫైల్స్ (తెలుగు) - 01.00 మేడమ్ వెబ్(ఇంగ్లీష్)- 4.20, 7.00, 9.40
స్క్రీన్-2 –	ఈగల్ (తెలుగు) - 11.30, 03.00, 6.30, 9.50
స్క్రీన్-3 –	ఊరు పేరు భైరవ కోన(తెలుగు) - 1.00, 4.00, 07.00, 10.00
స్క్రీన్-4 –	మేడమ్ వెబ్(ఇంగ్లీష్)- 12.15 హనుమాన్ (తెలుగు) - 3.30, 6.50 ఓయ్(తెలుగు) - 10.10